నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలి

క్యాంప్ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి, మే 18 : జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్‌లో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టర్ క్యాంప్ కార్యాలయ నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులను కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. ఆదివారం ఇంజినీరింగ్ అధికారులతో క్యాంప్ కార్యాలయ నిర్మాణాలను కలెక్టర్ సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 2.5 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టిందన్నారు. కలెక్టర్ వెంట ఆర్‌అండ్‌బీ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు సన్మానం

విద్యార్థులకు జ్ఞాపికలను అందజేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

సదాశివపేట, మే 18 : విద్యార్థులు చదువుల్లో రాణించాలని కోట పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ అన్నారు. ఆదివారం లోపలికోట పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో లోపలి కోట హనుమాన్ మందిరం అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్, కాశీనాథం, గణేశం, రమేశ్, పరమేశ్వర్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

మేదపల్లిలో బసవేశ్వర విగ్రహావిష్కరణ

బసవేశ్వర విగ్రహావిష్కరణ చేసిన నాయకులు, పీఠాధిపతులు

ఝరాసంగం, మే 18 : బసవేశ్వరుడు కుల, వర్ణ, లింగ వివక్ష లేని సమసమాజ స్థాపనకు కృషి చేశారని, ప్రతి ఒక్కరూ ఆ మహాత్ముడి అడుగుజాడల్లో నడవాలని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మేదపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, ధనశ్రీ పీఠాధిపతి వీరేశ్వర శివాచార్య, చిలేపల్లి బసవలింగ అవధూతగిరి మహారాజ్ మల్లన్న, రంజోల్ మఠం రాచయ్య స్వామి వేద మంత్రోచ్చరణాల మధ్య ఆవిష్కరించారు. పీఠాధిపతులు, నాయకులను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ ఉమకాంత్ పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం, ఝరాసంగం పట్టణాధ్యక్షుడు ఏజాజ్ బాబా, కేతకీ ఆలయ మాజీ చైర్మన్లు నీలా వెంకటేశం, నర్సింహాగౌడ్, మాజీ ఎంపీటీసీ విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పరమేశ్వర్ పాటిల్, ప్రభు పాటిల్, సంగమేశ్వర్, నాయకులు నరేశ్, సంగమేశ్వర్ పాటిల్, గాలయ్య, తీన్మార్ నర్సింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

వెంకటాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నేతలు

కోహీర్, మే18 : మండలంలోని వెంకటాపూర్‌లో ఆదివారం బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నేతలు అందజేశారు. మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు రాజశేఖర్, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మాణయ్య గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజు, రత్నం, అంజయ్యగౌడ్, శివ లింగప్ప, తదితరులు ఉన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

మునిపల్లి : వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

పుల్కల్ : వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే

మునిపల్లి, మే 18 : మండల పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బుర్ర నర్సింహులు కుమారుడు ఎల్లప్ప వివాహానికి అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కాసువాగుల ముంతాజ్ మేనకోడలు వివాహానికి హాజరై జంటను ఆశీర్వదించారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మొగులయ్య, మాజీ ఉప సర్పంచ్ తుడుం దుర్గయ్య, మండలాధ్యక్షుడు మ్యాతరి మానయ్య, మైనార్టీ అధ్యక్షుడు మౌలానా, నేతలు ఫరూక్ పటేల్, తుడుం సుభాశ్ తదితరులు ఉన్నారు.

పుల్కల్‌లో..

పుల్కల్, మే 18 : మండలం లోని మిన్పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సార భగవాన్ వివాహం ఆదివారం మిన్పూర్‌లో జరిగింది. వివాహానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మండలాధ్యక్షుడు మాచర్ల విజయ్ కుమార్, నాయకులు శ్రీశైలం, రమేశ్, మురళి, లక్ష్మయ్య ఉన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలి

రాయికోడ్, మే 18 : సమజంలో ప్రతి ఒక్కరూ భక్తిభవంతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇటిక్యాపల్లిలో నూతనంగా నిర్మాణం చేపట్టిన చర్చిని ఆయన ప్రారంభించారు. చర్చి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. సమవేశంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు సాయికుమార్, మండలాధ్యక్షుడు విఠల్, వరం వైస్ చైర్మన్ తుకారం, మండల మైనార్టీ నాయకుడు మహిబుబ్‌పాటిల్, నాయకులు సంగమేశ్వర్, అంజి, కిష్టారెడ్డి ఉన్నారు.

అధ్వానంగా రైతు వేదిక

నిర్వాహణ సరిగ్గా లేక పెరిగిన ముళ్లకంపలు

ఇటిక్యాపల్లిలో రైతు వేదిక

రాయికోడ్, మే 18 : రైతు వేదిక నిర్వాహణ అధ్వానంగా మారింది. మండల పరిధిలోని ఇటిక్యాపల్లిలో ఉన్న రైతు వేదిక నిర్వాహణ సరిగా లేక అవరణలో ఉన్న చెట్లుకు నీళ్లు పోయడం లేదు, చుట్టు పక్కల చెత్తా, ముళ్లకంపలు పెరిగిపోయాయి. ఇటిక్యాపల్లిలో ఉన్న రైతు వేదికకు వ్యవసాయ శాఖ అధికారులు రావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రైతులకు ఉపయోగడే రైతు వేదికను వినియోగంలోకి తీసుకురావాలని పలు గ్రామాల రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

పండుల స్వైర విహారం

జిన్నారం, మే 18 : మండల కేంద్రంలో పండుల సంచారం విపరీతంగా పెరిగిపోతున్నది. పండుల స్వైర విహారంతో జనావాసాల మధ్య గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. మురుగునీటి గుంటలు చెత్తకుప్పలను ఆవాసాలుగా చేసుకొని వీధిలో విచ్చలవిడిగా సంచరిస్తుండడంతో వ్యాధులు ప్రబలే అవకాశముందని, ఎప్పుడు ఏ వ్యాధిన భారిన పడతామెమోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికలు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వెనుకడుగు

- అడ్డంకిగా మారిన నిబంధనలు
- మోడల్ హౌస్ నిర్మాణంపై అసహనం
- ముగ్గు పోసిన ముందుకు జరగని వైనం
- పైలట్ ప్రాజెక్టు గ్రామంలో తీరిది..

50 గజాల్లో ఆగిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం

జిన్నారం, మే 18 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు బహుముఖ సమస్యలు ఎదుర్కొంటున్నారు. పథకంలో భాగంగా మొదటి విడతలో ఒక్కొక్క గ్రామాన్ని ఎంపిక చేశారు. జిన్నారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి మాదారం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. గ్రామంలోని 216 మందితో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, 52 మందితో షార్ట్‌లిస్ట్ తయారు చేసి అర్హులైన పేద లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టింది. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత కూడా అర్హులైన వారు ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం ఒక్క ఇల్లుకు రూ. 5 లక్షలు మంజూరు చేయడంతో పాటు ఐదు విడతల్లో అందించేందుకు ఏర్పాటు చేశారు. 52 మంది లబ్ధిదారులు ముగ్గు పోసిన వీరిలో కేవలం పదుల సంఖ్యలోనే బేస్మెంట్, గోడల నిర్మా ణం చేపట్టారు. ముగ్గులు పోసిన లబ్ధిదారులు పూర్తిస్థాయిలో ఇండ్లను నిర్మించేందుకు ముం దుకు రావడం లేదు. నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణానికి 600 చదరపు అడుగులు అనే నిబంధన తొలిగించాలని ప్రతిపాదన లబ్ధిదారుల నుంచి వ్యక్తమవుతున్నది. క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పరిశీలించేందుకు వచ్చిన అధికారులకు లబ్ధిదారులు నిబంధన తొలిగించాలని గోడు వెళ్లబోసుకుంటున్నారు.

మోడల్ ఇంటి నమూనా..

ప్రభుత్వం ఇందిరమ్మ మోడల్ హౌస్ పేరిట నిర్మించిన నమూనాను గమనించిన ప్రజల నుంచి భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రూ . 5 లక్షల్లో విడతల వారీగా కేవలం 400 చదరపు అడుగుల్లో హాల్, కిచెన్, అటాచ్‌డ్ బాత్రూం నిర్మించారు. చిన్నపాటిగా తయారుచేసిన కిచెన్ రూమ్‌కి ఓ కిటికీ పెట్టి పొడవైన బండను అమర్చారు. విద్యుత్, వెంటిలేషన్ వంటి కల్పించినా కూడా వీటితో పోలిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వంలోని డబుల్ బెడ్ రూమ్‌లే నయమని లబ్ధిదారులు చెబుతున్నారు. ఇంటి నమూనా చాలా చిన్నదిగా కనిపిస్తుందంటూ నిర్మాణాన్ని చూసిన ప్రజలు నిట్టూర్పు విడుస్తున్నారు.

కొత్త నిబంధనలతో లబ్ధిదారుల పరేషాన్

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు సంఖ్య తగ్గించాలని యోచనతో ప్రభుత్వం కనిపిస్తోంది. ఏవేవో సాకులు చెబుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చదరపు అడుగుల లోపు ఉండాలని ఆదేశాలు జారీచేసింది. ఒక వేళ ప్రభుత్వం విధించిన నిబంధనల మధ్య లేకపోతే వెంటనే ఆ ఇంటి నిర్మాణాలను రద్దు చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ప్రభుత్వం పెట్టిన నిబంధనలకు ఇంటి నిర్మాణాలు జరగడం కష్టంగా మారింది. ఇచ్చేదేదో సక్కగా ఈయక ఇన్ని కొర్రీలు ఏంటని ప్రభుత్వ తీరుపై లబ్ధిదారులు మండిపడుతున్నారు.

50 గజాల నిబంధన తో వెనుకడుగు

గ్రామంలో 200 పైచిలుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మా ణం చేపట్టేందుకు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం 50 గజాల నిబంధన ఎత్తివేసినట్లయితే లబ్ధిదారులు సంతోషంగా ఇంటి నిర్మాణం చేపడతారు. షార్ట్‌లిస్ట్ అనంతరం 52 మందికి కేవలం పదుల సంఖ్యలోనే లబ్ధిదారులు ముందుకు వచ్చి ఇండ్లు కట్టుకుంటున్నారు. అసలైన నిరుపేదలు చాలామంది వెనుకడుగు వేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి 50 గజాల నిబంధన ఎత్తివేయాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను డబుల్ బెడ్‌రూంతో నిజం చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరిట లబ్ధిదారులకు కొర్రీలు పెడుతున్నది.

-గణేశ్, మాదారం గ్రామస్తుడు

లబ్ధిదారుల్లో అసహనం..

సొంతింటి కల నెరవేరుతుంది అనుకున్న లబ్ధిదారులు అసహనానికి గురవుతున్నారు. లబ్ధిదారులను గుర్తించిన ప్రభుత్వం ఇండ్ల నిర్మాణంలో వెనుకడుగు వేస్తోంది. సకాలంలో నిర్మాణానికి సహకరించడం లేదు. కాలయాపనతో ఎదురుచూపులు చూస్తున్నారు. పథకంలోని పలు నిబంధనలు నిర్మాణానికి అడ్డంకిగా మారాయి. నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం ఇండ్ల నిర్మాణంలో వెసులుబాటు కల్పించాలి. అప్పుడే అందరూ తమ కలల సౌధాన్ని నిజం చేసుకుంటారు.

- విజయ్ కుమార్ గౌడ్, యువజన నాయకుడు, మాదారం

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి, నాయకులు

గుమ్మడిదల, మే 18 : భ్రమరాంబమల్లికార్జునస్వామి విగ్రహప్రతిష్ఠాపనోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించడం అభినందనీయమని పటాన్‌చెరు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో ఆలేటి జగన్‌మోహన్‌రెడ్డి, ఆలేటి వెంకట్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో భ్రమరాంబమల్లికార్జునస్వామి విగ్రహప్రతిష్ఠాపనోత్సవాన్ని ఆదివారం వేదపండితులు ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం దేవదేవతల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, వీరభద్రస్వామి ఆలయక మిటీ చైర్మ్ మద్దిప్రతాప్‌రెడ్డి, ఈవో శశిధర్ గుప్తా, మాజీ చైర్మన్లు గటాటి భద్రప్ప, సద్దివి జయబాస్కర్‌రెడ్డి, సురభి నాగేందర్‌గౌడ్ ఆత్మకమిటీ చైర్మన్ లింగన్నగారి శ్రీనివాస్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లు అభిశెట్టి రాజశేఖర్, ఆంజనేయులు, వేణు, హన్మంత్‌రెడ్డి, శంకర్, నాయకులు పుట్టనర్సింగ్‌రావు, గటాటి రమేశ్, మడపతిగణేశ్, మల్లేశ్‌గౌడ్, సత్తయ్య, రామప్ప పాల్గొన్నారు.

రూప్లాతండాలో కొనసాగుతున్న శిబిరం

కొనసాగుతున్న వైద్య శిబిరం

సిర్గాపూర్, మే 18 : మండలంలోని రూప్లాతండాలో ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడినట్లు సంబంధిత మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగమణి తెలిపారు. ఆదివారం తండాలో మూడో రోజు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వల్పంగా జ్వరం, కాళ్ల నొప్పులతో బాధపడుతున్నవారికి మందులు, మాత్రలు ఇచ్చి, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. చికున్ గున్యాలాంటి వ్యాధి ఏమాత్రం లేదని, ప్రజలు ఆపోహలతో ఆందోళన చెం దాల్సిన అవసరం లేదని స్థానికులకు సూచించారు. ప్రజల ఆరోగ్యం పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని తెలిపారు.

పేదలకు అందని ద్రాక్షగా విద్య

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శోభన్ నాయక్

ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతులలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు శోభన్

సంగారెడ్డి, మే 18 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా ప్రభుత్వ విద్య తయారైందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శోభన్ తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వై జ్ఞానిక శిక్షణ తరగతుల ప్రారంభానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మన దేశంలో నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు పరిష్కర మార్గాలు చేయడంలేదని వాపోయారు. కార్పొరేట్ విధానాలతో పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా విద్య మిగిలిపోయిందని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేశ్, అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్, అర్జున్, నాయకులు సాక్షి, పవన్, పూజ, భవ్యశ్రీ, చంద్రశేఖర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు మాకొద్దు

నల్లవల్లి జేఏసీ నాయకులు

గుమ్మడిదల, మే 18 : ప్యారానగర్ డంపింగ్‌యార్డు మాకొద్దు అని నల్లవల్లి జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండలంలోని ప్యారానగర్ డంపింగ్ యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా రైతు జేఏసీ నాయకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఆదివారానికి 103వ రోజుకు చేరుకున్నది. బీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సదానంద రెడ్డి, సూర్యనారాయణ దీక్షకు సంఘీభావం తెలిపారు. వెంటనే డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

దుమ్ము, ధూళితో ప్రయాణికుల ఇబ్బందులు

రోడ్డు మరమ్మతులకు పక్కనే కుప్పలుగా పోసిన కంకర మిశ్రమం

పుల్కల్, మే 18 : మండల కేంద్రమైన పుల్కల్ రోడ్డును బాగు చేయండి సారూ అంటూ ప్రయాణికులు, మండల ప్రజలు కోరుతున్నారు. పుల్కల్ నుం చి సింగూరు వెళ్లే రోడ్డు గుంతలమయంగా ఏర్పడి ప్రయాణికుల రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మండల ప్రజలు పలుమార్లు వాపోయారు. ప్రయాణికుల ఇబ్బందులు తొలిగించేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు కంకర మిశ్రమం తీసుకు వచ్చి టిప్పర్లతో రోడ్డు పక్కన వేశారు.. కానీ నెలలు గడుస్తున్నా అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్ట లేక పోయారు. దీంతో గాలివాన దుమ్ము, ధూళి ఎక్కువ రావడంతో రోడ్డు పక్కన ఉన్న షాపు నిర్వాహకులు, పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా వెంటనే రోడ్డు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాయు కాలుష్యంతో ఆందోళన

జిన్నారం, మే 18 : ఆరోగ్యానికి వాయి కాలుష్యం అత్యంత ప్రమాదకారిగా మారుబోతుందని ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక వాడలోని రసాయన పరిశ్రమల నుంచి వెలువడే ఘాటైన విష వాయువులు శ్వాస తీసుకోకుండా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని వాపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా విషవాయువులను విడుదల చేయడం పారిశ్రామిక వాడలో నిత్యకృత్యంగా మారిందంటున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ముమ్మరంగా ధాన్యం కొనుగోలు

418 మంది రైతులు, 20,123.20 క్వింటాళ్లు

కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలతో సిబ్బంది

సిర్గాపూర్, మే 18 : మండలంలోని ఐదు గ్రామాల్లో వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు జోరుగా సాగుతున్నాయి. ఈ మేరకు ఆదివారం రైతులు తెచ్చిన ధాన్యాన్ని కాంటా పెట్టి కొనుగోలు చేసినట్లు ఏపీఎం అనంతయ్య, సీసీ సంతోష్ తెలిపారు. మండలం పరిధిలోని గోసాయిపల్లి, సుల్తానాబాద్, సంగం-సిర్గాపూర్, కడ్పల్, పోచాపూర్ గ్రామాల్లో ఆదివారం వరకు మొత్తం 418 మంది రైతుల నుంచి 50,308 వడ్ల బస్తాలు, 20,123.20 క్వింటాళ్ల వడ్లను కొనుగోలు చేసినట్లు వివరించారు. సన్నవడ్లు 5 మంది రైతుల నుంచి 468 క్వింటాళ్లు కొన్నట్లు చెప్పారు. సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

కార్యకర్తకు నివాళి

బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న చింతా సాయినాథ్

కొండాపూర్, మే 18 : మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన జంగిలి ప్రేమ్ కుమార్ మృతి చెందడంపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్ అంత్యకియ్యల్లో పాల్గొన్నారు. పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ పరంగా కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీనిచ్చారు. మండలాధ్యక్షుడు విఠల్, మాజీ సర్పంచ్ నర్సింహులు, మాజీ ఎంపీటీసీ అర్చనా అంజీ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వెంకటాపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నేతలు

కోహీర్, మే18 : మండలంలోని వెంకటాపూర్‌లో ఆదివారం సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మంజూరు చేసిన రూ. ఐదు లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ మృతి

హత్నూర, మే 18 : హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ బేగరిసాయిలు (80) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. బేగరిసాయిలు ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగ విరమణ అనంతరం హత్నూర పీఏసీఎస్ డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహప్రతిష్ఠాపన

హాజరుకానున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

రామచంద్రాపురం, మే 18 : తెల్లాపూర్‌లో నూతనంగా నిర్మించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకను నిర్వహించనున్నట్లు విశ్వకర్మ సంఘం సభ్యులు ఆదివారం తెలిపారు. ఈ మహోత్సవానికి మాజీమంత్రి హరీశ్‌రావు హాజరవుతున్నారని నిర్వాహకులు తెలిపారు.

జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌నకు ఆదర్శ విద్యార్థులు

జిన్నారం, మే 18 : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ 2025-26 విద్య సంవత్సరానికి బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు కార్తీక్, శ్రీనివాస్, అర్చన, అనుశ్రీ, కీర్తి, లితిన్, కల్పన, శృతి, సమూర్త, శ్రీవర్షిత, చరిత, జాగృతి జాతీయ స్థాయి స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ. వెయ్యి చొప్పున ఏడాదికి రూ.12వేలు కేంద్ర ప్రభుత్వం నేరుగా విద్యార్థుల అకౌంట్లో జమ చేస్తుందని ప్రిన్సిపల్ వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

భవనాన్ని వినియోగంలోకి తేవాలి

- మొన్న పశువుల ఉత్పత్తి కేంద్రం.. నిన్న పెరటి కోళ్ల పెంపకం
- నేడు అన్నింటికీ మూత
- ఇబ్బందుల్లో రైతులు
- పట్టించుకొని అధికారులు

గొటిగార్‌పల్లి గ్రామ శివారులో మూత పడిన పెరటి కోళ్ల పెంపకం కేంద్రం

కోహీర్, మే 18 : ఒకనాడు ఆ కేంద్రంలో వ్యవసాయానికి అవసరమయ్యే ఎద్దులను ఉత్పత్తి చేసి రైతులకు అందించారు. దియోని రకం పేరుతో ఎద్దులను రైతులకు సబ్సిడీపై పంపిణీ చేశారు. తర్వాత వైద్యుల కొరత, సిబ్బంది లేక అందుబాటులో లేకపోవడంతో పశుత్పత్తి కేంద్రానికి స్వస్తి పలికారు. ఆ తర్వాత రైతుల అభివృద్ధి కోసం పెరటి కోళ్ల పెపకం చేపట్టారు. కానీ సరైన ప్రణాళికలు లేక పోవడంతో మూసివేశారు. దీంతో పశువుల ఉత్పత్తి కేంద్రంతో పాటు పెరటి కోళ్ల పెంపకం కూడా అటకెక్కింది. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని గొటిగార్‌పల్లి గ్రామ శివారులో విశా ల మైన భవనం ఉన్నది. జహీరాబాద్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దివంగత మల్చెల్మ బాగారెడ్డి హయాంలో దియోని పశుత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. 1975 నుంచి 2014 వరకు కేంద్రాన్ని కొనసాగించారు. అనేక మంది రైతులకు ఎద్దులను అందించారు. వేలం పాట ద్వారా రైతులు వాటిని కైవసం చేసుకునేవారు. వాటిని పొందిన రైతులు సంతోషంగా వ్యవసాయం చేసేవారు. కానీ పశువుల సంఖ్య తగ్గడం, వైద్య సిబ్బంది, కార్మికులు అం దుబాటులో లేకపోవడంతో కేంద్రాన్ని ఉపసంహరించుకున్నారు.

తెలంగాణ ఏర్పాటుతో కోళ్ల పెంపకం

గొటిగార్‌పల్లి దియోని కేంద్రంలో పెరటి కోళ్ల పెంపకానికి నాంది పలికింది. స్థానిక భవనంలో యంత్రాల సాయంతో గుడ్లను పొదిగి వనరాజా, గిరిరాజా రకం కోళ్ల పిల్లలను తయారు చేసి సబ్సిడీపై అందించేవారు. ఆయా గ్రామాల డ్వాక్రా మహిళా సంఘాలు, రైతులకు పంపిణీ చేశారు. తక్కువ ధరకు విక్రయించి వారి